# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం03 జనవరి2025

Digital Edition




## ప్రజాభవన్‌లో సంచార చేపల విక్రయ వాహనాల ప్రారంభం..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను తీసుకొస్తుంది. ఈ క్రమంలో మంత్రి సీతక్క రేపు సంచార చేపల విక్రయ వాహనాలను ప్రారంభించనున్నారు.ప్రజా భవన్ వేదికగా ఉదయం 9.30 గంటలకు మంత్రి వాహనాలను ప్రారంభించనున్నారు. తొలి విడతలో 25 వాహనాలను లబ్దిదారులకు అందచేయనున్నారు మంత్రి సీతక్క. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద సెర్ప్ ద్వారా స్వయం సహాయక బృందాలకు సంచార చేపల విక్రయ వాహనాలను అందజేయనున్నారు. చేపల విక్రయంలో ఉన్న ఆసక్తి గల ఎస్ హెచ్ జిలను జిల్లా మత్స్య అధికారులు, డిఆర్‌డిఓలు ఎంపిక చేశారు. పచ్చి చేపలతో పాటు చేపల వంటకాలను విక్రయించేలా సంచార చేపల విక్రయ వాహనాలు ఉండనున్నాయి.

# ఇండి కూటమిలోకి ‘నితీశ్’ రావాలన్నా లాలూ..

ప్రజా గొంతుక డెస్క్ బిహార్ సీఎం నితీశ్ కుమార్ తిరిగి ‘ఇండి’ కూటమిలోకి తిరిగి రావాలని మాజీ సీఎం, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన ప్రతిపాదనలపై ఆయన స్పందించారు.అసలు మీరు ఏం మాట్లాడుతున్నారు..( క్యా బోల్ రహే హైన్) ” అని జర్నలిస్టులతో అన్నారు. మీరు ఏం మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదని జేడీ(యూ) బాస్ అన్నారు.నిజానికి బిహార్ లో ఒకప్పుడు ఆర్జేడీ, జేడీ(యూ) మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉండేవి. అయితే 2014 ఎన్నికల్లో మోదీ హవాతో ఇరువురు నేతలు చేతులు కలిపారు. దాంతో రెండు సార్లు ఈ నేతలు పొత్తు పెట్టుకుని అధికారాన్ని పంచుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రాణం పోసుకున్న ఇండి కూటమికి బీజం వేసింది నితీశే.. కానీ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో



ఆయన తిరిగి ఎన్డీఏ లో చేరారు.లాలూ ఆఫర్..లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం మీడియా ఉత్సుకత తన మీద చూపడానికి మాత్రమే ఇలా మాట్లాడారని ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్ అన్నారు. పరోక్షంగా ఆయన మాటల తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేశారు.లాలూ ఓ టెలివిజన్ ఛానెల్ తో మాట్లాడుతూ... “ ఆయన(నితీశ్) కోసం మా తలుపులు తెరిచే ఉన్నాయి. అతను తన గేట్లు కూడా విప్పాలి. ఇది రెండు వైపులా నుంచి ప్రజలకు మేలు చేస్తుంది. రాకపోకలను సులభతరం చేస్తుంది” అని వ్యాఖ్యానించారు

# కోటి మంది కార్యకర్తలకు ఇన్సూరెన్స్

ప్రజా గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీకి కోటి మంది కార్యకర్తలు ఉన్నారు. సభ్యత్వ నమోదులో ఆ పార్టీ చరిత్ర సృష్టించింది. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక వారికి విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని టీడీపీ తెలిపింది.2024 ఏడాది అక్టోబర్ 26న ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియాల్సి ఉన్నప్పటికీ




ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజులు పొడిగించినట్లుగా టీడీపీ ప్రకటించారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో దాదాపు కోటి మంది వరకు సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ మేరకు కోటి మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటికే యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు.

## జనవరి 3న మహిళా టీచర్స్ డే..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతి ఏడాది జనవరి 3న సావిత్రిబాయి ఫులే జయంతిని మహిళా టీచర్స్ డే నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మహిళల విద్య కోసం




సావిత్రిబాయి ఫులే చేసిన కృషిని గౌరవించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టుగా తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 3వ తేదీని “మహిళా టీచర్స్ డే”గా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించింది. ఇందుకోసం అయ్యే ఖర్చును విద్యా శాఖ బడ్జెట్ నుంచి కేటాయించాలని తెలిపింది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ కూడా అవసరమైన చర్యలకు తక్షణమే తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# సీఎం పై కవిత సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం హైదరాబాదులోని ఆమె నివాసంలో నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని ఎమ్మెల్సీ కవిత తప్పు పట్టారు. రైతులకు షరతులు విధించడం ఏంటి అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని సీరియస్ అయ్యారు.ఎలాంటి నిబంధనలను విధించకుండా వేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణం అన్నారు. అసలు రైతులను వ్యవసాయం చేసుకొని ఇస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడతారా అని ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత



ఏర్పడిందని.. ఏడాది పాలనలోనే ఈ స్థాయిలో ప్రజా దారుణ కోల్పోయిన పార్టీ మరి ఏదీ లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక రేవంత్ రెడ్డి చేతులెత్తేసారని ఎద్దేవ చేశారు.

## 6న చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ఈ నెల 6న ప్రారంభించనున్నారు.అధునిక హంగులతో నిర్మించిన ఈ స్టేషన్ తో జంటనగరాల రైల్వే ప్రయాణికులకు రవాణా సేవలు సులభతరం కానున్నాయి. రూ.430 కోట్ల వ్యయంతో ఈ టర్మినల్ నిర్మాణం పూర్తి చేశారు. అయితే డిసెంబర్ 28నే ఈ టర్మినల్ ను రైల్వే మంత్రి అశ్విన్ వైష్టవ్ ప్రారంభించాల్సి ఉన్నా మాజీ ప్రధాని మన్మోహన్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. నగరంలోని సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ ప్రధాన రైల్వే స్టేషన్లపై భారం తగ్గించేలా చర్లపల్లి స్టేషన్ ను నిర్మించారు. ఇక్కడి నుంచి 25 ప్రధాన రైళు రాకపోకలు సాగించేలా నిర్ణయించారు. అంతర్జాతీయ విమానాశ్రయ హంగులతో చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రయాణికులకు అందుబాటులో కి వస్తోంది. హైదరాబాద్ – సికింద్రాబాద్ రైల్వే లో చర్లపల్లి రైల్వే స్టేషన్ అద్భుతమైన టర్మినల్ గా ఆవిష్కారం కానుంది.





# ఎమ్మెల్యే వివేకానంద ను సన్మానించిన మేడ్చల్ మెట్రో సాధన సమితి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గురువారం మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి మేడ్చల్ ప్రాంతానికి మెట్రో సాధనలో కీలకంగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర తెలంగాణ ప్రాంతానికి కీలకమైన కుత్బుల్లాపూర్ ప్రాంతం నుండి నిత్యం నగరానికి లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని, ప్రజల మనోభావాలను ప్రభుత్వానికి గుర్తుచేసి మెట్రో ను సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు కుంట సిద్ధిరాములు, మెట్రో సాధన సమితి కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, జార్జ్, మహేందర్ రెడ్డి, గోరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, పుప్పాల నాగరాజు, అనిల్ సామినేని, గిరిధర్, మోహన్ రెడ్డి, చిరంజీవి, సురేష్, భూపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన3వ వార్డ్ కౌన్సిలర్ కవిత వీరన్న

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 2 నర్సంపేట

మున్సిపాలిటీ నిధులతో నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి 3వ వార్డు కౌన్సిలర్ కవిత – బానోత్ వీరన్న అన్నారు.నర్సంపేట పట్టణంలోని 3వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోత్ కవిత వీరన్న మాట్లాడుతూ టి యు ఎఫ్ ఐ డి సినిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు,ముత్యం శ్రీనివాస్, రామగిరి యాదగిరి, మంచినీళ్ళ కృష్ణమూర్తి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,



# నాయకుడిగా-వైద్యుడిగా తెల్లం సేవలు అమోఘమంటూ ప్రశంసలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిలేరూ "తెల్లం"కి మరెవ్వరూ- ప్రజా నాయకుడే...వైద్య సేవకుడైన వేళ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో పేరుగాంచిన ప్రముఖ వైద్యశాల%ళి%నిఖిత%రి% నందు అరుదైన ఆపరేషన్ విజయవంతం అయ్యింది.గత కొద్దిరోజులనుండి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న వి.ఆర్.పురం మండలానికి చెందిన కామమ్మ అనే 54 ఏళ్ల పేదింటి ఆడబిడ్డకు నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజావైద్యులుడా??తెల్లం వెంకటరావు వారి వైద్యబృందం నిర్విరామంగా కృషిచేసి సుమారు 5%ఖ+% ల బరువుగల కణితిని ఆపరేషన్ చేసి తొలగించారు.నేడు ఓవైపు నూతన సంవత్సరం%ళి2025రి% వేడుకలు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల హడావుడి, ఆత్మీయ సమావేశాల్లో బిజీబిజీ అయినామరోవైపు ఓ ఆడబిడ్డ వైద్య విషయం అందుకున్న వెంటనే రాజకీయం కంటే ప్రజాశ్రేయస్సే తన లక్ష్యంగా, ప్రజల ప్రాణాలే తన సేవకు అంకితభావమని భావిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో అనునిత్యం అనుకున్నరీతిలో వైద్యసాయం అందిస్తూభద్రాద్రి రాములోరి సన్నిధానాన రాముని సేవకుడిగా, ప్రజల సహాయకుడిగా నిలుస్తున్న భద్రాచలం శాసనసభ్యులుతెల్లం వెంకటరావు వైద్యకృషి.పట్టుదల.సేవాభావంపై హర్షంవ్యక్తంచేస్తున్న భద్రాద్రి ప్రజానీకం.

# కొత్త సంవత్సర కానుకగా కొత్త మెట్రో కారిడార్ల నిర్మించడం మన అదృష్టం

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



గ్రేటర్ హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ రెండు కీలక మెట్రో కారిడార్లు నిర్మించడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చాలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.మెట్రో రైల్ ఫేస్-2 బీ లో భాగంగా ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బండ్,బోయిన్ పల్లి,సుచిత్ర సర్కిల్,కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ మీదిగా 23 కిలోమీటర్ల వరకు అదే విధంగా జెబియస్ నుండి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల వరకు నిర్మాణం పొడగించే ప్రతిపాధనపై సీఎం రేవంత్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన కనెక్టివిటీని కోరుకునే నివాసితులకు ఈ పొడిగింపు కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వంతో ఈ అంశాన్ని ఎన్నిసార్లు లేవనెత్తినా పట్టించుకోలేదన్నారు.ఈ ప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరిస్తున్నందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇరుముడితో శబరిమల యాత్రకు బయలుదేరిన భక్తులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి వారి మాల ధరించి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు గురుస్వాములచే ఇరుముడి కట్టుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం. స్వాములు యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్, ఇరుముడితో కేరళలోని శబరిమలై వెళ్తున్న అయ్యప్ప మాలదారుల సందర్భాన్ని పురస్కరించుకొని మాలదారులను సన్మానించి, అయ్యప్ప స్వామి దర్శనంతో క్షేమంగా రావాలని, అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి తొర్పునూరి నరసింహ గౌడ్, మరియు గురు స్వాములు, అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# డిప్యూటీ మేయర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది సాయి, హరి కృష్ణ, రమేష్, అరుణ్, వెంకట్, నంద కిషోర్, శివ, రాహుల్, రవి నాయకులు మంజునాథ్, దశరథ్,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి పాఠశాలలో ప్లేట్లు పలకల పంపిణీ.

మాఘు రాజేందర్ రెడ్డి జ్ఞాపకార్థం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 2 :



మెదక్ జిల్లా.నర్సాపూర్ మండల్ తుజాల్పూర్ అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు ప్లేట్లు,పలకలు, వాటర్ బాటిల్స్, బల్పం బాక్సులు పంపిణీ చేసిన చల్లా వెంకటేష్, చల్ల శేఖర్, గాలి లక్ష్మీనారాయణ, అనిల్ గౌడ్, అక్కపల్లి నాగేష్, అక్కపల్లి నవీన్ పాల్గొన్నారు.

# కాచాపూర్ మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులు గా ముదాం చిన్న బాబు ఎన్నిక
ప్రజాగొంతుక. 02/01/25.కామారెడ్డి ప్రతినిధి.



భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ముదాం చిన్న బాబు ,ఉపాధ్యక్షులుగా ఆకుతోట శ్రీశైలం,కోశాధికారి ముదాం బాబు లను ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గంకు గ్రామ మున్నూరుకాపు సంఘం సభ్యులు కొత్త కార్యవర్గంను మరియు మండల ప్రధానకార్యదర్శి ముదాం శ్రీధర్ పటేల్ లను శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా అధ్యకుడు బాబు మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఎన్నుకున్నందుకు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు కుల అభివృద్ధికి నా వంతుగా ఎల్లవేళలా కృషి చెస్తానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ముదాం శ్రీధర్ పటేల్,మున్నూరుకాపు పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి

వలిగొండ జనవరి 2 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త కీర్తిశేషులు నీలం బాబురావు ఇటీవల అకాల మరణం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గురువారం గోపరాజు పల్లి బాబురావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎంపీటీసీ నీలం లలితకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి చిల్లరి స్వామి. పాలకూర్ల మల్లేశం నలబోలు ధర్మేందర్ వలమల బిక్షపతి. నీలం నరేష్ నీలం సుమన్ సలిగంజి నరసయ్య ఊదరి దశరథ.కట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మనకు ముక్తిని శక్తిని ప్రసాదించేదే రామనామం

అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు




రామ నామమే శాశ్వతమని నమ్మిన హరేరామ హరేకృష్ణ భజన బృందం నేటికి 21వ వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారాములకు సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండనక, వాననక, చలిని కూడా లెక్క చేయకుండా ప్రతిరోజు రామాలయంకు ఉదయం 4గంటలవరకు చేరుకొని హరేరామ నామ సంకీర్తనను ప్రారంభించి సూర్యోదయం లోపే 6గంటలకు హారతి ఇచ్చేవాన్ని అని తెలిపారు. మనకు చివరి వరకు తోడు వచ్చేది, వెంట ఉండి నడిపించేది రామ నామమే అన్నారు. అందుకే ప్రతి రోజు రామనామాన్ని లిఖించి తరించాలన్నారు. ప్రస్తుతం అద్దాల మందిరం వద్ద నామ సంకీర్తన కొనసాగిస్తున్నామన్నారు.



# సి ఈ ఐ ఆర్. పోర్టల్ ద్వారా లభించిన ఫోన్ల ను బాధితులకు అందజేసిన సదశివానగర్. ఎస్సై. రంజిత్.

ప్రజాగొంతుక. కామారెడ్డి /సదశివానగర్. ప్రతినిధి. 02/01/25.

"కామారెడ్డి: సదాశివనగర్ మండలంలో ఇటీవల పలువురు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అప్పగించినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. ఐదుగురు వ్యక్తులు తమ ఫోన్లు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. ఎవరైనా తమ ఫోన్లు పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు."

# కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల ఆందోళన.

కమిషనర్ కి వినతి పత్రం.మూడు నెలల వేతనం వెంటనే చెల్లించలి.లేని యెడల మెరుపు సమ్మె చేస్తాము. రెక్క ఆడితే డొక్కా ఆడని పరిస్థితి కార్మికులది. ఏఐటీయూసీ.2021/60.జీ ఓ. అమలు చేయాలి ప్రతి ఒక్కరి కి పని కల్పించాలి ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పిబాలరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని అలాగే 2 ఏరియర్స్ ఇవ్వాలని చెప్పి కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీలో దాదాపు 30 సంవత్సరాలు పైగా సానిటేషన్ నీటి సరఫరా ఎలక్ట్రిషన్ విభాగాలలో దాదాపు 380 మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నారు గత అక్టోబర్ నెల నుండి డిసెంబర్ వరకు మూడు నెలల వేతనాలు పారిశుధ్య కార్మికులకు రెండు నెలల వేతనాలు ఇవ్వాలని కానీ కార్మికులకు ఇప్పటివరకు కూడా వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్ లేదంటున్నారు కార్మికులు అర్ధాకలితో అలమటించిపోతున్నారు విధులు నిర్వహిస్తున్న బీద కార్మికులకు పట్ల ఎలాంటి కనికరం లేక రెక్క ఆడితే కానీ డొక్కా నిండని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని గతంలో కూడా అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం బకాయిపడిన వేతనాలు వెంటనే చెల్లించాలని అలాగే మున్సిపల్ లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు స్కిల్ నాన్ స్కిల్డ్ కార్మికులకు కూడా వేతనాలు ఒకే విధంగా ఇస్తున్నారు అని వారన్నారు అదేవిధంగా గ్రూపుల ద్వారా కాకుండా కార్మికుల అకౌంట్లో డబ్బులు వచ్చే విధంగా చేయాల నీ అలాగే అందరికీ పని చెప్పే విధంగా ఉండాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని లేకుంటే విధి లేని పరిస్థితులలో మెరుపు సమ్మెకు వెళ్తామని ఏఐటీ యూసీగా డిమాండ్ చేస్తున్నాం కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం 2021 లో తీసుకొచ్చిన జీవో నెంబర్ 60 అమలు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ దశరథ్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు రాజిరెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి రాజు ఆర్ లక్ష్మణ్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే రేపు జరిగే క్యాబినెట్ మీటింగ్లో రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేసి అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని ప్రారంభించండి

: దళిత బంధు ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ .....లి మంగపేట // ప్రజా గొంతుక // జనవరి (02):



కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా దళితుల అభివృద్ధి మీద ఉంటే రేపు జరిగే తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ఏదైతే రెండవ విడత దళిత బంధు పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోకిల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...గత సంవత్సర కాలంగా రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వివిధ జిల్లాల కలెక్టర్ అకౌంట్లో ఉన్న డబ్బులు వేయమని ఎన్ని కార్యక్రమాలు చేసినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరేఎత్తనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు...జనవరి 6 తారీఖున ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ లో జరిగే దళిత బంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభ పోస్టర్ కార్యక్రమాన్ని మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో మంగపేట మండల దళిత బంధు లబ్ధిదారుల అధ్యక్షుడు బియ్యం శ్రీను గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్ రాష్ట్ర గౌరవ సలహాదారు దర్శనాల సంజీవ హాజరయ్యారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కచ్చితంగా రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేసే విధంగా నూతన సంవత్సరంలో నూతన కార్యాచరణను తీసుకోవడానికి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, దళిత సంఘాలను ఆహ్వానించి దళితుల ఐక్యతను దళితుల ఆకాంక్షను, దళితుల ఆవేదనను, తెలిసే విధంగా కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు...ఇకనైనా గౌరవ మంత్రి సీతక్క గారు తక్షణమే స్పందించి చింతకాని మండలంలో గౌరవ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు ఏ విధంగా అయితే రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు నిధులను అందించారో ములుగు జిల్లాలోని దళితులపై నిజంగా ప్రేమ ఉంటే సీతక్క గారు తక్షణమే జిల్లా కలెక్టర్ గారికి విడుదల నిధులు విడుదల చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అప్పుడే గౌరవ మంత్రి గారు దళితుల అభివృద్ధి కోసం పని చేస్తుందని దళితులు విశ్వసిస్తారని వారు తెలిపారు....రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని లేని పక్షంలో కచ్చితంగా సరికొత్త పంతాలో కార్యక్రమాలు రూపొందించి దళితులకు న్యాయం చేసే విధంగా చేస్తామని కోగిల మహేష్ తెలిపారు..... ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రి శామ్ బాబు, డివిజన్ ఇంచార్జ్ కాళ్ల రామకృష్ణ జిల్లా నాయకులు ఎనగందుల మొగిలి, జయరాజు కొలుకుల దేవేందర్, గంధం కిషోర్ మూగల రాము కూకట్ల శ్రీను సారయ్య మంచాల నాగేంద్ర బాబు పూసల నరసింహ రావు మోదుగు బాబు నైనారపు కేశవులు బీస సాంబయ్య నాగుల సతీష్ దుర్గం ఏకాంతం ఉప్పలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# రెండో రోజుకు చేరిన సివిల్ సప్లైహమాలీలా.సమ్మె

ప్రజాగొంతుక . కామారెడ్డి ప్రతినిధి.02/01/25.





ఏఐటీయూసీ అనుబంధ సంఘం. సివిల్ సప్లై అమాలి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రెండో రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల సమ్మె. కామారెడ్డి జిల్లా ఆర్డిఓ ఆఫీస్ ముందు సమ్మెలో భాగంగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వివిఎల్ నరసింహారెడ్డి జిల్లా అధ్యక్షులు పి బాలరాజు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలు గత మూడు సంవత్సరాలుగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్న గత ప్రభుత్వము ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారన్నారు గతంలో చర్చల ద్వారా 26 రూపాయల నుండి 29 రూపాయలకు క్వింటాల్ కు పెంచడం జరిగింది మరియు జీవోను వెంటనే విడుదల చేయాలని పెంచిన అమలు రేట్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కార్మికులకు కామారెడ్డి జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని కార్మికులకు ఎస్ఐ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు కనీసపించెను 10000 ఇవ్వాలని ప్రమాదం జరిగి చనిపోయిన కార్మికునికి 10 లక్షలు ఇవ్వాలని అలాగే కార్మికుడికి పని భద్రత ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసి కనీస వేతనం ఎగుమతి దిగుమతి 29 రూపాయలు చెల్లించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బీరయ్య గంగరాజు సంపత్ రాజశేఖర్ భీమయ్య బాజీ కృష్ణ శ్రీనివాస్ ప్రవీణ్ మహేష్ ప్రసాద్ బాలమల్లు ఎల్లేశం సాయిలు పద్మ మరియు ఈ సమ్మెకు సంఘీభావంగా ఏఐటీయూసీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ మున్సిపల్ నాయకులు రాజిరెడ్డి పాల్గొన్నారు

# పెంచిన కూలీ రెట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలి

హమాలీల సమ్మెతో రేషన్ షాపులకు నిలిచిపోయిన బియ్యం సరఫరా /సిపిఐ పార్టీ డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బచనగోని గాలయ్య ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలని సిపిఐ డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బచనగోని గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని గురువారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హామాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండవ రోజు గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు బి గాలయ్య మద్దతు తెలిపి మాట్లాడుతూ హమాలీల మరియు స్వీపర్లకు కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి కూలీ రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయని దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి నూతన రేట్లు ఇవ్వాల్సి ఉంది.ఇట్టి విషయమై 4.10. 2024 నాడు సివిల్ సప్లై కమిషన్ సమక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగిందని మూడు నెలలు పూర్తి కావస్తున్న నేటికీ జరిగిన ఒప్పందాన్ని అమలు చేయనందున సమ్మె అనివార్యమైందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ఆలేరు మోత్కూరు చౌటుప్పల్ రామన్నపేట గోడౌన్లు సుమారు 100 మంది హమాలీలు మరియు స్వీపర్ పనిచేస్తున్నారని హమాలిల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితం అయ్యాయని తక్షణమే ప్రభుత్వం స్పందించి జీవోను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మరియు దేపా భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03-25 చిక్కిరి శ్రీకాంత్






మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు ( వివిఎస్ఎన్ ) యువజన నాయకులు స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ కాలనీ, జింకలాభావి కాలనీ, వికాస్ నగర్, క్రాంతి నగర్, సాయి కృష్ణ నగర్, నరసింహపురి కాలనీ లో పారిశుద్ధ కార్మికులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ %ూ% మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మరియు లిమహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ూ%టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం డాక్టర్స్ కాలనీ అభివృద్ధి గురించి కాలనీ అధ్యక్షులు .లింగారెడ్డి, జిగిని రామమూర్తి, వన్నాడీ శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి సురబోయిన వెంకటేష్ యాదవ్ కాలనీ సమస్యల గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో , మాజీ మార్కెటింగ్ చైర్మన్ బోయిన మహేందర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి సరూర్నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్, బేరా బాలకృష్ణ,ధనరాజ్, చిక్కుల శివ ప్రసాద్ ,గులషన్, మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్ యాదగిరి, సైదులు,భాస్కర్, కాలనీ వాసులు దయాకర్,ఆంజనేయులు, నరేష్, సూర్యనారాయణ, ఆచార్యులు, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి డాక్టర్స్ కాలనీ మహిళా మండలి అధ్యక్షులు మమతా,సరితా నిత్య, సంధ్య, వాణి,రమ,రాధికా, రేణుక, సౌమ్య ప్రశాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోడుప్పల్ మేయర్ ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక బోడుప్పల్ డివిజన్ 2 డిసెంబర్ 2025



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంల భారీ గజమాలతో మేయర్ అజయ్ కుమార్ యాదవ్ శాల్వాతో సన్మానించిన వారికి జన్మదిన శుభాకాంక్షలు నూతన సంవత్సర శు భాకాంక్షలు ఇంకా ఈ కార్యక్రమంల గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్య మాట్లాడుతూ ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని మీరు మునుముందు ఇంకా ఉన్నతమైన పదవులు అలంకరించాలని మా గౌతమ్ నగర్ ను ఇంకా మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ ప్రధాన కార్యదర్శి స్ ముత్యాలు ,కాలనీ సలహాదారుడు ఎండి గఫర్, ఉపాధ్యక్షులు ఉపేందర్ చారి, కోశాధికారి వరికుప్పల సహకార దర్శ రవి, అబ్దుల్లా, సతీష్,వెంకటేష్,మల్లయ్య, లక్ష్మణ్ ,రవి ,అంజి ,బద్రు ,పి మధు, ప్రతాప్ రమేష్ యూత్ సెక్రటరీ కిరణ్ ,రవి ,పాషా, జైసింగ్ కాలనీవాసులు అందరం కలిసి మేయర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడమైనది

# బడంపేట్ 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలియజేసిన అమడపురం రాజు గౌడ్,కర్ణకోట నరేష్, కాలనీవాసులు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





బడంపేట్ 28వ డివిజన్ కార్పొరేటర్ బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ని కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, కే శ్రీహర్ష, నరిమళ్ళ శ్రీనివాస్, నాగభూషణ్, సాంబశివుడు, పవన్ కుమార్, సాయి రెడ్డి, శివ, కిట్టు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా..సూర్ణగంటి అర్జున్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సమావేశంలో పాల్గొన్నవారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.నాయకత్వంతో బడంపేట్ మునిసిపాలిటీకి మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాయకత్వానికి నాయకుడి పట్ల అభిమానానికి చిహ్నంగా నిలిచింది.సమగ్ర అభివృద్ధి పట్ల అంకితభావాన్ని మరోసారి స్పష్టంగా తెలియజేసింది.అందరికీ కొత్త సంవత్సరంలో శాంతి, ఆనందం, ఆరోగ్యం, మరియు అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమం ముగిసింది.



# హరిహర నామాలను లిఖించి రామకోటి రామరాజు అందజేసిన లాయర్లు

ఈ లిఖిత యజ్ఞంలో పాల్గొనడం మా అదృష్టం: బార్ అసోసియేషన్

శివ, కేశవులకు బేధం లేదని శృంగేరి పీఠం వారు లోక కల్యాణర్ధం లిఖిత యజ్ఞం చేపట్టిగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వారు శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్నారు. గురువారం నాడు ఈ లిఖిత యజ్ఞంలో గజ్వేల్ లాయర్లు పాల్గొని రామ, శివ నామాలను అక్కడే లిఖించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం బార్ అసోసియేన్ అధ్యక్షులు చెన్రాజు పాండరి మాట్లాడుతూ మాకు సమయం కూడా దొరకదు అలాంటిది రామకోటి రామరాజు వల్ల మేమందరం నామాలను లిఖించి అందించే భాగ్యం కలగడం మా అదృష్టం గా భావిస్తున్నామన్నారు. ప్రతి భక్తునిచే లిఖిపజేస్తున్న రామకోటి రామరాజు పట్టుదల అమోఘం అని లాయర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల రాజు, ప్రధాన కార్యదర్శి మర్కంటి శ్రీను, కోశాధికారి నర్సింహా చారి, న్యాయవాదులు, బాల ముకుందర్ రెడ్డి, భాస్కర్, హరికృష్ణ, హరిశంకర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, నరేష్ చారి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# ఎంపీ అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రేపటిలోగా 50 శాతం పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటును పూర్తిచేసి, జిల్లా పార్టీకి నివేదిక అందించాలని, తద్వారా మండల స్థాయిలో కమిటీ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు..బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, పసుల నర్సింహా యాదవ్, శివారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,చేగు సుధాకర్, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, కృష్ణ, గడ్డమీది రాజు,ఇంద్రసేన రెడ్డి, బాల్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, వన్నం శ్రీనివాస్, చౌడం శ్రీనివాస్, కల్వకొలు తిరుపతి,ఎంపీ అరుణమ్మ,పార్టీ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపింది మరియు కొత్త సంవత్సరంలో బీజేపీ కార్యాచరణకు నూతన దిశను ప్రసాదించింది.

# చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.జిల్లా ఎస్పి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాల




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-ఎక్స్.ఐ లో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు.ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం,పాల్వంచ,భద్రాచలం,ఇల్లందు,మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.ఆపరేషన్ -స్మైల్ ఎక్స్.ఐ కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్- ఎక్స్.ఐ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - ఎక్స్.ఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో,హొటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హొమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.

# తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కొలను

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలుగు దినపత్రిక ప్రజాజ్వాల నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లిలోని తన కార్యాలయంలో ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ..నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ప్రజాజ్వాల దిన పత్రిక పనిచేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ప్రజాజ్వల దినపత్రిక మరింత అభివృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దికుంటలో విద్యుత్ లిలిలో ఓల్టేజి సమస్యను తీర్చిన విద్యుత్ అధికారులు.

లైన్మెన్ మహ్మద్. జూనియర్ లైన్మెన్ నరేష్.
ప్రజాగొంతుక. రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. 02/01/25.



కామారెడ్డి జిల్లా. రామారెడ్డి. మండలం మద్దికుంట గ్రామంలో గత కొన్ని రోజులుగా విద్యుత్. లో ఓల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండేది. ఈ సమస్య ను విద్యుత్ అధికారి. అయినా. మహ్మద్. ద్రుష్టి కి గ్రామస్తులు తీసుకెళ్లగా. వెంటనే. జూనియర్ లైన్మెన్. నరేష్. కలిసి లో లో ఓల్టేజ్. సమస్య ను తీర్చారు. ఈ కార్యక్రమంలో. విద్యుత్ పని లో అనుభవం ఉన్న. గరిశే. రాజయ్య. తోట. రాజశేఖర్ (రాజు )సహాయం చేశారు. వీరికి గ్రామ పంచాయతీ కార్యదర్శి. అరవింద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమం లో. గ్రామ పంచాయతీ సిబ్బంది. గంగ రాజు. కారోబార్. రాజయ్య. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి బూత్ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బూత్ లకు బిజెపి బూత్ కమిటీల ఎన్నిక స్థానిక కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి గోశిక పురుషోత్తం పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. 30వ బూత్ అధ్యక్షులు గా గోశిక ధనంజయ 31వ బూత్ అధ్యక్షులు చింతకింది సంపత్ 34వ బూత్ అధ్యక్షులు గోశిక భావనఋషి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి బిజెపి నాయకులు గోషిక మురళి గోశిక భాస్కర్ నోముల రఘునాథ్ బడుగు కృష్ణ జెల్లా నారాయణ గోశిక నరహరి కర్నాటి మోహన్ బడుగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డా " జస్ట్ స్ షమీమ్ అక్తర్ మాజీ న్యాయమూర్తి ఎస్సి వర్గీకరణ కమిటీ ఏక సభ్య కమిషనర్ చైర్మన్ ఎదుట హాజరైన ఉమ్మడి జిల్లా ఏం ఆర్ పి ఎస్ నాయకులు.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. 02/01/24

నిజామాబాద్ జిల్లా" మరియు.కామారెడ్డి.జిల్లా నేషనల్' మాదిగ' రాజకీయ పోరంట సమితి. కార్యవర్గం తమరికి తెలియ జేయునది. ఏమనగా! డా: బాబ సాహేబ్ కల్పించిన ఎస్సి.ఉమ్మడి రిజర్వేషన్.వల్ల తెలగా ణ రాష్ట్రం తో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం విద్యాం రాజకీయా ఆర్థిక, సంక్షేమరంగాల్లో తీవ్ర అన్యాయం జరుగవచ్చు న్నది.మాదిగ కులం లో 59 ఉప కులాలు ఉన్నాయ్.. ఇది మాదిగ సామాజిక న్యాయము. కోసం గత 30 ఏళ్ళగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 'కుల వర్గీకరణకై.పోరాడు తున్నది. తెల్పింది. తెలంగాణ రాష్ట్రం లో మాదిగాల శాతం70% కావున ఎస్సి వర్గీకరణ చేసుకునే మీ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి మాదిగలకు 10% రిజర్వేషన్ వాట కల్పించాలని ఏం. ఆర్. పి ఎస్.మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. రమేష్ మాదిగ నాయకత్వంలో పనిచేస్తున్న ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కార్యవర్గం కోరుతున్నాం. ఆర్.భాగయ్య మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ కార్యక్రమంలో దల్ల సురేష్ మారన నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాను గంటి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 2:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలో టాటా ఏస్ ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో చిన్న గొట్టిముక్కుల గ్రామస్తులు గాయపడిన విషయం తెలుసుకొని మండల కేంద్రమైన శివంపేట లో గల శ్రీ సాయి నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి అధర్యపడవద్దని అండగా మేముంటానని భరోసా కల్పించారు. నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించిన నర్సాపూర్ తాలూకా ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆవుల రాజు రెడ్డి.ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం,కమలాపూల్ సింగ్,వారాల గణేష్,షేక్ అలీ,ఈసారపు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మేఘనన్న ఆర్థిక సహాయం!

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కేశపాగ రాముడు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న లక్ష్మణ్ నాయుడు యువ నాయకుడు, శ్రీ తూడి మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా మేఘా రెడ్డి గారు తక్షణమే స్పందించి మృతుడి కుటుంబానికి అయ్యవారిపల్లి కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా5000/ రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. మృతుడు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చెన్నయ్య గారు, లక్ష్మణ్ నాయుడు, ప్రభాకర్ గౌడ్, ఎండి నిరంజన్, రమేష్ నాయుడు, బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కలిసిన గౌడ సంఘం నాయకులు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మండలంలోని గౌడ సోదరులు, గీత కార్మికులు మైలార్ దేవ్ పల్లిలోని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ నివాసాన్ని సందర్శించారు. మండల పరిధిలో గీత కార్మికులు మరియు గౌడ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. గీత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ధన్యవాదాలు తెలిపిన నాయకులు. ఈ సందర్భంగా, చిన్నగోల్కొండ సహకార బ్యాంకు బొమ్మ దావణకార్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు..కాంగ్రెస్ నాయకులు..కమ్మదనం నందం గౌడ్,మోతియా నాయక్,కే. నాగేశ్వర్ గౌడ్,వినయ్,ఇతర గౌడ సోదరులు, గీత కార్మికులు. ఈ సమావేశం సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. గీత కార్మికులు గౌడ సోదరుల కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే గౌడ్ తీసుకున్న చొరవకు ప్రజలు ప్రశంసలు తెలిపారు.

# నవీన్ గుప్తా స్వగృహానికి తేనేటి విందుకు హాజరైన ఆవుల రాజిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 2 :



మెదక్ జిల్లా.శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా గారి ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి హాజరై తేనేటివిందు స్వీకరించిన నర్సాపూర్ తాలూకా ఇన్చార్జి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, గౌరీ శంకర్,షఫీ, భాయ్, షేక్ అలీ, ప్రభు లింగం గౌడ్, రాజు గౌడ్, ఆంజనేయులు, కే రాములు, చెంది బలవంత రెడ్డి, సతీష్ మరియు పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ తో కేఎల్ఆర్ మరియు దేపా భాస్కర్ రెడ్డి భేటీ

నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02-25 చిక్కిరి శ్రీకాంత్ మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు



మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ ను ఆయన ఛాంబర్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు కాంగ్రెస్ నేతలు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఫోర్త్ సిటీతో మహా నగరంగా మారనున్న నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని గుర్తుచేశారు. లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఉచిత బియ్యం, నిత్యావసరాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కిచ్చెన్నగారు కోరారు. మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన పలు సంక్షేమ పథకాల సూచనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసి పేదలకు సన్నబియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 16వ మహా పడిపూజ ఆహ్వానం

పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమం ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02- 25 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, మాజీ ఎంపీపీ, బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో 16వ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు అనంతరం ఇరుముడి కార్యక్రమం పెద్ద ఎత్తున ఉంటుంది అలాగే అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొని భక్తులందరూ ఆ భగవంతుని ఆశీస్సులు తీసుకోవాలని కోరుకుంటూ... మాల ధరించినటువంటి అయ్యప్ప భక్తులందరూ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి శోబయాత్రగా పెద్ద ఎత్తున శబరిమల యాత్రకు బయలుదేరుతున్నారు కాబట్టి భక్తులందరూ పెద్ద ఎత్తున రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ... అలాగే పెద్దపులి నాగారం గ్రామస్తులు పడమటి తండా గ్రామస్తులు నందు పల్లి గ్రామస్తులు తీగలకుంట తండా ఏనుగు చెరువు తండా హిందూ భక్తులందరూ కూడా పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటూ హిందూ భక్తులందరూ పెద్ద ఎత్తున రావాలని కోరుకుంటూ..... మీ కుండే వెంకటేష్

# సమగ్ర శిక్ష ఉద్యోగుల మానవ హారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా :జనవరి :02



సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లాల్లో 24వ రోజు నిరోధిక సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త సంవత్సరంలోనైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,మా కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని, తక్షణమే ప్రభుత్వం స్పందించి పే స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక పెద్ద గడియారం సెంటర్లో భారీ మానవహారం నిర్వహించి అక్కడి నుండి జిల్లా విద్యాశాఖ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు దాదాపు 7 కిలోమీటర్లు శాంతియుత మహార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భరగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురీ కృష్ణ,బొమ్మగాని రాజు మాట్లాడుతూ...సమగ్ర శిక్షా ఉద్యోగుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత 24 రోజులుగా శాంతియుతంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వానికి మా యొక్క వేదనను తెలియజేస్తున్నా ప్రభుత్వం స్పందించట్లేదని తక్షణమే విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్,క్రాంతి కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్,ఎం.నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి,అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి, కోశాధికారి పుష్పలత, సాయిలు,ఉపాధ్యక్షుడు వెంకట్,జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొనిన బైకు: ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**శంషాబాద్, జనవరి 02 (ప్రజా గొంతుక ):**



గండిగూడ నేషనల్ హైవే 44 వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న బోర్వెల్ లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది.

పోలీసుల వివరాలు: శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, షాద్‌నగర్ నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న నరసింహ అనే వ్యక్తి లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నరసింహకు తీవ్ర గాయాలవడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందగా, వెనుక కూర్చున్న శ్రీనివాస్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.

ప్రమాదానికి కారణం: పోలీసులు అజాగ్రత్తగా బైక్ నడపడం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. బైక్ నంబర్ ప్లేట్, ఆర్‌సీ ఆధారంగా దర్యాప్తు చేయగా, బైక్ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసుగా నమోదైందని గుర్తించారు.

దర్యాప్తు వివరాలు:సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా బైక్‌ను నరసింహ దొంగిలించినట్లు తేలింది. వెనుక కూర్చున్న శ్రీనివాస్ బాచుపల్లి ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. నరసింహ మరణంతో పాటు, అతని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

మరోవైపు:ఈ ఘటనపై పోలీసులు మరింత సమాచారం సేకరిస్తూ, నరసింహ చరిత్రను పరిశీలిస్తున్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 02 (ప్రజాగొంతుక):**





గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లోని హేమ సాయి లేక్ టవర్స్ అపార్టుమెంట్స్ లో రూ. 53 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 116 కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధమైన వనరులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, తరిగిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్దమైన సౌర శక్తిని వాడుకొని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, 116 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుచేసిన మొట్టమొదటి అపార్ట్మెంట్ ఇదే కావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. హేమ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ను %రూజ% చైర్మన్ గాంధీ గారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు బాగుండాలని కాలుష్యం నివారించాలని ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గేటెడ్ కమ్యూనిటీలకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వం.. పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఎలక్ట్రిక్ వాహన రంగం వైపు పరుగులు పెడుతోందన్న ఆయన. . భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. కాబట్టి ప్రతీ గేటెడ్ కమ్యూనిటీలో, అపార్ట్మెంట్ లో ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రిప్రగడ సత్యనారాయణ రావు , హేమ సాయి లేక్ వ్యూ టవర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ హరీష్ దామరాజు, వైస్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, సెక్రెటరీ శ్రీనివాస్ వోలేటి, ట్రెజరర్ రాజన్ బాబు, జాయింట్ సెక్రటరీ పరిమల్ సహు, అడిషనల్ సెక్రెటరీ ప్రతాప్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కె, రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పట్టణ కాంగ్రెస్,జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 2) సూర్యాపేట:



మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడుగా నలగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో దక్షిణ భారతదేశంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం హర్షణీయమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జానారెడ్డి పాత్ర కీలకమని , తనయుడి రఘువీర్ రెడ్డి ని జానారెడ్డి ప్రజాసేవ కొరకు రాజకీయాల్లోకి తీసుకురావడం శుభప్రదం అని ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ వేములకొండ పద్మ, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలటి మాణిక్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి రాజు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకన్న,అరుణ్ కుమార్, చెంచల నిఖిల్,ఊట్కూరి దివ్య,గడ్డం శిరీష,నరేంద్రుని శ్రీధర్,కృష్ణమూర్తి,వీరబోయిన సతీష్,కొండూరు మహేష్, ఇగ్రార్,సాజిద్ నీడ్స్, షాదం దామోదర్ రెడ్డి, బంధం విష్ణు నాని, చింత సుధీర్, జానీ, యశ్వంత్, గడ్డం నాగరాజు, వినయ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు చర్యలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖకు ఆధునిక పరికరాలు... ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పరిపాలనలో భాగంగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహించే భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖకు ఆధునిక పరికరాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధునికరణ, జిల్లాలో నిర్వహించే భూముల సర్వే నాణ్యత నైపుణ్యం పెంపుదలకు సర్వే శాఖకు ఒక డి.జి.పి.ఎస్, 6 రోవర్ లను అందించడం జరిగిందని, వీటిని వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు త్వరితగతిని అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, డి.ఐ గణపతి , తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) డైరీ మరియు క్యాలెండర్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రంపోడు నందు జడ్.పి.హెచ్.ఎస్ చేపూరు ప్రధానోపాధ్యాయులు మంగళ నాయక్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, సీనియర్ ఉపాధ్యాయులు బి. పాండురయ్య గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో, పాఠశాల పరిరక్షణలో, విద్యాభివృద్ధికి తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని, విద్యారంగ సమస్యలను నిరంతరము ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో కృషి చేస్తున్న గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మరొకసారి గెలిపించుకోవడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి. ఏ. లను మరియు పిఆర్సి ని అమలు చేయాలని ప్రభుత్వంని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, కోశాధికారి సురేష్ కుమార్, శంకర్, రామలింగమ్మ, శ్రీదేవి, అలివేలు, గిరిబాబు, సురేష్, రవి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండల కేంద్రానికి చెందిన రెడ్డెమోని తిరుపతమ్మ గురువారం అకస్మికంగా మృతి చెందారు. ఈ విషాదాన్ని తెలుసుకున్న కేశంపేట మండల సీనియర్ జర్నలిస్ట్ గుంద్రాతి రమణ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ?5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా.రమణ గౌడ్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, ఈ ఆర్థిక సహాయం వారి కష్టాలను కొంతమేర తీరుస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:కేశంపేట మాజీ ఉప సర్పంచ్ పోలేమోని కృష్ణయ్య,చాకలి రాములు,చాపల కృష్ణయ్య,సురమోని శివ,గడ్డల కుమార్,ఈ కార్యక్రమం మానవీయ సంబంధాలకు, సామాజిక బాధ్యతకు అద్దం పట్టే విధంగా నిలిచింది.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

డీఎస్పీ జి, రవి ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ప్రారంభం
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి2) సూర్యాపేట:



ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా మహిళలు స్వశక్తితో ఎదగాలని సూర్యాపేట డివీస్పీ జి, రవి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వసుంధర షాపింగ్ మాల్ సమీపంలో నిర్వాహకులు కె, శ్వేత రవి, ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి ఫ్యాషన్స్ బోటి క్విస్ ఫ్యాషన్ హబ్ లో మగ్గం వర్క్ బ్లౌజులు లేటెస్ట్ డిజైన్ లతో మిషన్ ఎంబ్రాయిడరీ వర్క్స్ అందుబాటులో ఉన్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్యాషన్ హబ్ ను ఏర్పాటు చేయడం అభినంద నీయమని చెప్పారు. స్వయ కృషి తో ఉపాధి పొందేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్, ఐ, నారాయణరాజు,పాలడుగు రవి, పాలడుగు గిరి,జి,కవిత,భారతి, ఝాన్సీ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 2-25 చిక్కిరి శ్రీకాంత్



కడ్తాల్ టౌన్ లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, కామినేని హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి , మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మరియు ఉప్పల వెంకటేష్ తదితరులు పాల్గొని మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు.

# ఎమ్మెల్సీ కోటిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డిని ఆయన నివాసం బోయగూడెంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ.. గుర్రంపోడు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మండలంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని,ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మునుకుంట్ల రాజేష్ రెడ్డి,నారోజు వెంకటాచారి,అందుగుల స్వరణ్, పరిపూర్ణా చారి,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా:జనవరి:02

ఈనెల 20 వరకు నిర్వహిస్తున్న ఆన్లైన్ టెట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్ లో ఉన్న ఎస్పిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆన్లైన్ టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేసి పరీక్షకు కేటాయించిన అభ్యర్థులు, హాజరైన అభ్యర్థులు, గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెట్ పరీక్ష నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ఉదయం,మధ్యాహ్నం రెండు విడతలలో పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు,మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు 2 విడతల్లో ఆన్లైన్ ద్వారా టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం ఉదయం నిర్వహించిన పరీక్షను ఆమె తనకి చేశారు. కాగా ఈ కేంద్రానికి 180 మంది అభ్యర్థులను కేటాయించగా,గురువారం నాటి ఉదయం పరీక్షకు 118 మంది హాజరైనట్లు నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.మొదటి రోజు జిల్లాలో నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట డీఈఓ భిక్షపతి తదితరులు ఉన్నారు

# జెడ్ సి ఉపేందర్ రెడ్డికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 02 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై,పలు సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో చర్చించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ శంకర్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న గౌడ్ మరియు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 02 (ప్రజాగొంతుక):

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు ఉమా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రేసులో రఘునందన్ రావు.

ప్రజా గొంతుక న్యూస్ డిస్క్



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. వాక్చాతుర్యం దూకుడుగా వ్యవహరించడం కార్యకర్తలతో కలుపుగోలుగా ఉన్న వ్యక్తిగా రఘునందన్ రావుకు పార్టీలో గుర్తింపు ఉంది. దుబ్బాక ఎమ్మెల్యే ఎన్నికల్లో బిఆర్ఎస్ ను దెబ్బకొట్టుకు పోయి ఎన్నికల్లో గెలవడం, మెదక్ లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను ఓడించి మెదక్ ఎంపీగా గెలవడం రఘునందన్ రావుకు కలిసి వచ్చే అంశాలుగా చెప్పుకోవచ్చు.

# రోడ్లపైన వడ్లు నేర్పడం ప్రమాదకరం..పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండల ప్రజలకు మరియు రైతులకు పొత్కపల్లి పోలీస్ వారి విజ్ఞప్తి రోడ్ల పై వడ్లను నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోవడం గాని తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశాలు ఉంటాయి కనుక రైతులు గమనించి శ్రద్ధ తీసుకోవాలని గుండ్లపల్లి,గుంపుల, గూడెం ఓదెల, కొలనూరు గల డబల్ రోడ్డు ఇతర రహదారులపై రైతులు వడ్ల కుప్పలను నేర్పరాదని వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్ళు పెట్టకూడదని ప్రయాణికులకు వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రైతులు రోడ్ల పైన నేర్పడం చేస్తే యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు.



# డి.ఆర్.డి.ఓ కాళిందిని కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ సభ్యులు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డి.ఆర్.డి.ఓ కాళిందిని ని జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ (ఐ ఎన్ టి యు సి) మర్యాదపూర్వకంగాఆఫీస్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకులు అందరూ బాగా పనిచేసి జిల్లాను ముందంజలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) అధ్యక్షులు ఆవాల ప్రసాద్, జనరల్ సెక్రెటరీ వేల్పుల దేవేందర్, ఉపాధ్యక్షులు ముప్పిడి నగేష్, కార్యవర్గ సభ్యులు పల్లె సుధాకర్,మంథిని డివిజన్ అధ్యక్షులు అరుకల రమేష్, ఉపాధ్యక్షులు ఎంజాల సతీష్, కార్యదర్శి కన్నూరి రాజయ్య, మంథిని మండల అధ్యక్షులు జట్టి అర్జున్ ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసిన. అదనపు ఎస్పీ.



ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. 01/02/24 కరుణాకర్.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను అదనపు ఎస్పీ బి.చైతన్య రెడ్డి గురువారం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సరము లో. ప్రభుత్వ ఉద్యోగులు సమిష్టి కృషితో పని చేయాలి. జిల్లా. ఆశీష్ సంఘ్వాన్..





ప్రభుత్వ ఉద్యోగుల నూతన విషెస్. కార్యక్రమంలో కలెక్టర్ ఉద్ఘటన.గత సంవత్సరము. సమిష్టి కృషి తో పని చేశాం మంచి పేరు సంపాదించినము.ధాన్యం సేకరణ లో రాష్ట్రము లో రెండో స్థానంలో నిలిచాం.దాదాపు రైతు ఖాతాల్లో వెయ్యి కోట్లు జమ చేశాం.రబీ సీజన్ లో ప్రథమ స్థానం లో నిలవాలి.500.బోనస్ కింద. 50.కోట్లు. రైతులకు జమ చేశాం.జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచాలి.ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం లో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి భాగస్వామ్యం కావాలిఅధికారులు. ఎల్లప్పుడూ. హాస్టల్. రెసిడెన్షియల్ స్కూల్స్ ను తనిఖీ చేయాలి.విద్యార్థులకు. నాణ్యమైన విద్య. రుచికరమైన భోజనం అందజేయాలి.ప్రభుత్వ ఆసుపత్రులో నాణ్యమైన వైద్యం చేయాలి. ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. 02/01/24.

నూతన సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగుల సమిష్టి కృషితో జిల్లాకు మంచిపేరు ఘటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా విషెస్ తెలిపే కార్యక్రమాన్ని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, జిల్లాను అన్ని రంగాల్లో ప్రప్రథమంగా నిలిపేందుకు ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలని అన్నారు. గత 2024 సంవత్సరంలో ఉద్యోగుల సహకారంతో మంచిపేరు సంపాదించామని, అదే స్పూర్తితో కొత్త సంవత్సరంలో ప్రతిభను సంపాదించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుచుటలో ప్రతీ ఉద్యోగి భాగస్వాములు కావాలని అన్నారు. దాదాపు ఒక వెయ్యి కోట్ల రూపాయలతో వరి ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే రెండవ స్థానం నిలిచ్చామని , రబీలో కూడా వరి సేకరించి ప్రథమంలో నిలవాలని అన్నారు. సన్న వరి కొనుగోళ్లలో క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లించి 50 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. గత సంవత్సరం అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు చేపట్టి నాణ్యమైన వసతి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని, అట్టి చర్యల వలన విద్యార్థులకు నాణ్యమైన శుభ్రమైన రుచికరమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర పర్యటనలో వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రానున్న ఎన్నికల్లో, పథకాల అమలులో త్రికరణ శుద్ధిగా పనిచేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అమలు పరచాలని అన్నారు. కలెక్టర్ నేతృత్వంలో ఉద్యోగులు సమిష్టి బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ బాధ్యతను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందనీ గుర్తు చేసారు. ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రవాణా శాఖ వారిచే తయారు చేసిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్లాంకెట్ లు అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఒ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి అవసరం

మీడియా ఎల్లప్పుడూ బాధితుల పక్షాన్నే నిలవాలి అంచలంచలుగా అభివృద్ధి పథంలో ఎస్ ఎన్ 9టీయూడబ్ల్యూజేఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సాంకేతిక రంగంలో మీడియా దూసుకుపోతున్నప్పటికీ విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి తక్షణ అవసరమని, బాధితుల పక్షాన ఎల్లప్పుడూ మీడియా నిలబడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జే- ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత డాక్టర్ కృష్ణ బంటు చెప్పారు. ఎస్ ఎన్ 9 న్యూస్ ఛానల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విలువలతో కూడిన జర్నలిజానికి కేరాఫ్ అడ్రస్ గా ఎస్ ఎన్ 9 ఛానల్ బాధితులకు అండగా ఉందని, నిజాన్ని నిక్కచ్చిగా, నిష్కర్షగా, నిర్భయంగా ప్రసారం చేయడంలో అగ్రభాగాన ఉందని , కితాబునిచ్చారు. బాధితుల పక్షాన నిల్చుని అనేక వార్తా కథనాలు ఎస్ ఎన్ 9 ఛానల్ లో ప్రసారం చేసి బాధితుల కష్టాలు తీర్చడంలో ముందుందని కొనియాడారు. ఛానల్ అనతి కాలంలోనే అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం హర్షనీయమన్నారు. చానల్ సీఈవో, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కే పాషా జర్నలిజం రంగంలో తనకున్న అనుభవంతో, మానవతా దృక్పథంతో మంచి మంచి కథనాలను ప్రసారం చేసి మరుగున పడ్డ అనేకమంది పలు రంగాలకు చెందిన నిష్ణాతులు, సామాజిక సేవకుల జీవితాలను వెలుగులోకి తేవడం అభినందించదగ్గ విషయం అన్నారు. సంఘటన ఎక్కడ జరిగినా...సందర్భం ఏదైనా అన్ని రకాల కార్యక్రమాలను వెంటనే ప్రసారం చేసి వీక్షకుల హృదయాలను, ప్రజల ఆదరాభిమానాలను ఎస్ ఎన్ 9 ఛానల్ దక్కించుకోవడం గర్వకారణం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ 9 సీఈవో ఎస్ కే పాషా, టియుడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, జర్నలిస్టులు నందిపాటి సైదులు, ప్రభు కుమార్, ఆసిఫ్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల స్థలాన్ని కబ్జా చేసేందుకు కీలక నేతల కుట్ర

- తమకు ప్రతిపాదించిన ఇంటి స్థలాలను రక్షించండి- కబ్జాను అడ్డుకోవాలని, చెన్నూర్ తహసీల్దార్ కు జర్నలిస్టుల వినతి ప్రజాగొంతుక: జనవరి 02: చెన్నూరు





పదకొండేళ్ల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని బుధవారం చెన్నూర్ పట్టణానికి చెందిన పలువురు నేతలు ఆక్రమించే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకొని, అట్టి స్థలానికి రక్షణ కల్పించాలని చెన్నూరు ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కనుకుంట్ల వెంకట్రాజ్ మాట్లాడుతూ, పదకొండేళ్ల క్రితం అప్పటి అధికారులు జర్నలిస్టుల సంక్షేమార్థం వారి ఇళ్ల స్థలాల నిర్మాణానికి చెన్నూరు శివారులోని సర్వే నెం 863లో గల 2ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ప్రతిపాదించగా, నాటి నుండి నేటి వరకు తాము ఆ స్థలానికి రక్షణ కల్పిస్తూ వస్తున్నామని, కానీ కొద్ది రోజులుగా పట్టణానికి చెందిన పలువురు కీలక నేతలు అట్టి స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, అందులో భాగంగా బుధవారం అట్టి స్థలాన్ని చదును చేసే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకున్నామన్నారు. వారు చేస్తున్న ఆగడాలపై స్థానిక తహసీల్దార్ కు పలుమార్లు పిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని, ఇప్పటికైనా అట్టి స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేసి, కబ్జాకు ప్రయత్నం చేస్తున్న అక్రమార్కులపై తగు చర్యలు తీసుకొని జర్నలిస్టుల ఇంటి స్థలాలకు ప్రతిపాదించిన స్థలానికి రక్షణ కల్పించాలని కోరారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షల తెలియజేసారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ గారి జన్మదిన సందర్భంగా పులే బొకె ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు తెలుగు వార్త దినపత్రిక వారి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను, పల్లవి కిడ్స్ ప్లే స్కూల్ వారి నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు.

## నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణశ్రీ లకు నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,,నూతన సంవత్సరంలో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు.నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, పల్లె పట్టణ ప్రాంతాల అభివృద్ధి చర్యలు, ఆర్.ఓ.బి బ్రిడ్జి , జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రతి మండలంలో నమునా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీల పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్, విద్యుత్ సరఫరా పనులు, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ,,ప్రతి మండలంలో ఉపాధి హామీ పనుల్లో లేబర్ టర్న్ ఔట్ పెంచాలని, ఉపాధి కార్మికులకు కూలీల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, కూలీల చెల్లింపులు ఎటువంటి సమస్యలు రావద్దని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు (ఐ.హెచ్.హెచ్.ఎల్) మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాలలో చెత్త అధికంగా ఉంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, రోడ్ల పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేయాలని, ప్రతి రోజు మల్టి పర్పస్ వర్కర్లతో రోడ్లు శుభ్రం చేయించాలని, పారిశుధ్య పనులను నిరంతరం తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి రోజు గ్రామాలలో జరిగే పారిశుధ్య పనులు తనిఖీ చేస్తూ సిబ్బంది అటెండెన్స్ వేయాలని, సంక్రాంతి నాటికి పరిస్థితులు మారాలని అన్నారు. ఎంపిఓ లు అధికంగా గ్రామాలను తనిఖీ చేయాలని, సదరు తనిఖీ వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ పని తీరు పరిశీలన కోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న విద్యుత్ , త్రాగు నీటి సమస్యల వివరాలను వచ్చే శనివారం నాటికి జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. జాతీయ ఉపాధి హామీ క్రింద గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని, ప్రతి గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పోలింగ్ కు అవసరమైన పోలింగ్ కేంద్రాలు, అవసరమైన సిబ్బంది మొదలగు వివరాలను సరి చూసుకోవాలని అన్నారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించి పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహణ... జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ఈ నెల 4న శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 216 జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 4న శనివారం రోజున ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.



## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి చాంద్ పాషా, గౌతమ్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 02 (ప్రజాగొంతుక): ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో హాఫీజ్పేట్ డివిజన్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు చాంద్ పాషా,తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు , విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు.



## హాస్టల్ పిల్లల కోసం 35 దుప్పట్లు అందజేత...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే పిల్లల కోసం 35 దుప్పట్లను పంచాయతీ శాఖ అందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పదివేల రూపాయల విలువచేసే 35 దుప్పట్లను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారుల బృందం హాస్టల్స్ లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్ కు అందజేయడం జరిగింది. నూతన సంవత్సరంలో పంచాయతీ శాఖ మరింత ఉత్సాహవంతంగా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్, మండల పంచాయతీ అధికారులు సుదర్శన్, సమ్మిరెడ్డి ,అనిల్ రెడ్డి, రమేష్ ,వేణుమాధవ్, షబ్బీర్ పాష, ఆరిఫ్ పాషా, ఫయాజ్ అలీ ,కిరణ్ ,గోవర్ధన్, ఉమేష్, శేషయ్య సూరి, భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన - ఆవుల రాజిరెడ్డి మరియు చింతల వెంకట్రాంరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 2 :



మెదక్ జిల్లా.నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శివంపేట మండల కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గైనిబైటి బాపు గౌడ్ గారికి 60,000 వేలు రూపాయల చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారునికి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మరియు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మీకాంతం రావు, పులిమామిడి నవీన్ గుప్తా, పాక్స్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, వారాల గణేష్, షేక్ అలీ, వడ్ల శ్రీనివాస్, చాకలి రవీందర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి డీఎస్పీ జి, రవి

ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్,(జనవరి2) సూర్యాపేట:




ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా మహిళలు స్వశక్తితో ఎదగాలని సూర్యాపేట డిఎస్పీ జి, రవి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వసుంధర షాపింగ్ మాల్ సమీపంలో నిర్వాహకులు కె, శ్వేత రవి, ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి ఫ్యాషన్స్ బోటి క్విస్ ఫ్యాషన్ హబ్ లో మగ్గం వర్క్ బ్లౌజులు లేటెస్ట్ డిజైన్ లతో మిషన్ ఎంబ్రాయిడరీ వర్క్స్ అందుబాటులో ఉన్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్యాషన్ హబ్ ను ఏర్పాటు చేయడం అభినంద నీయమని చెప్పారు. స్వయ కృషి తో ఉపాధి పొందేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్, ఐ, నారాయణరాజు,పాలడుగు రవి, పాలడుగు గిరి,జి,కవిత,భారతి, ఝాన్సీ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేని షెడ్ల నిర్మాణం మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.

ప్రజా గొంతుక /బోడుప్పల్ డివిజన్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోడుప్పల్ చిలకనగర్ ప్రధాన రహదారిలో హేమ నగర్ కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారుల ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా భారీ షెడ్లు నిర్మించడం జరిగింది.మున్సిపల్ రూల్ ప్రకారం అనుమతులు లేకుండా షెడ్లు నిర్మాణం చేయకూడదు అయినను కూడా ప్రధాన రహదారి వెంబడి ఇంత భారీగా షెడ్లు నిర్మిస్తున్నారంటే మతలబ్ ఏమిటో అర్థం అవుతుంది..టౌన్ ప్లానింగ్ అధికారుల చేతివాటం వలన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ అధికారులు జేబులు నింపుకుంటూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు కాబట్టి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్లను తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..ఇటువంటి అనుమతులు లేని నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ కూడా దృష్టి పెట్టి టి పి అధికారులపై కిందిస్థాయి సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన - ఆవుల రాజిరెడ్డి మరియు చింతల వెంకట్రాంరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 2 :

మెదక్ జిల్లా.నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శివంపేట మండల కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గైనిబైటి బాపు గౌడ్ గారికి 60,000 వేలు రూపాయల చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారునికి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మరియు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మీకాంతం రావు, పులిమామిడి నవీన్ గుప్తా, పాక్స్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, వారాల గణేష్, షేక్ అలీ, వడ్ల శ్రీనివాస్, చాకలి రవీందర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దోమ నూతన పిఎసిఎస్ చైర్మన్ గా యాదవ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండలం నూతన పిఎసిఎస్ చైర్మన్ గా ఆగిరాల యాదవ రెడ్డి. ఎన్నికయ్యారు ఇంతకుముందు ఉన్న పిఎసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పై డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాస తీర్మానంలో ఆగిరాల యాదవ రెడ్డి. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో నూతన పిఎసిఎస్ చైర్మన్ గా పాలకవర్గంలో రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సన్మానించడం జరిగింది..



## మూడవరోజు వరహావతారం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



ముక్కోటి ఉత్సవాలలో మూడవ రోజు గురువారం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామివారు వరాహావతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీమతి కె. కల్యాణి వారిచే "శ్రీనివాస కల్యాణం" హరికథా కాలక్షేపం నిర్వహించుట జరిగినది...తదుపరి స్వామివారికి కోలాటం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యముల నడుమ ఘనంగా తిరువీధి సేవ నిర్వహించదమైనది.. స్థానికులు భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని తరించారు... ఈకార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు రవికుమార్ శర్మ, నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజచార్యులు, శివ, రాము తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా గొంతుక



# మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శి పోస్టులను భర్తీ చేయాలి

బీఎస్పీ మండల ఇన్చార్జి కొప్పుల నారాయణ ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శి పోస్టులను భర్తీ చేసి, ఇన్చార్జి కార్యదర్శులుగా వ్యవహరిస్తున్న వారిపై పని ఒత్తిడి తగ్గించాలని బీఎస్పీ మండల ఇన్చార్జి కొప్పుల నారాయణ అన్నారు. ఖాళీగా ఉన్న కార్యదర్శి స్థానాలను రెగ్యులర్ ఉద్యోగులతో భర్తీ చేయకుండా సమీప పంచాయితీ కార్యదర్శులతో తాత్కాలిక ఏర్పాటు చేయడం వల్ల ఆయా పంచాయితీలకు కు వారు అందుబాటు లో లేకపోవడం వల్ల ఆ పంచాయతీలలో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని అన్నారు. పంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ కి పనులు అప్పగించడానికి ఇంచార్జ్ కార్యదర్శి కి సమయాభావం లేనందున ఆయా పంచాయతీలలో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతున్నాయని అన్నారు. కాబట్టి పంచాయతీ కార్యదర్శులు ఇన్చార్జి వ్యవస్థకు దూరంగా ఉంచి, వారిపై పని ఒత్తిడి కల్పించకుండా ఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్టులను భర్తీ చేసి పంచాయతీలలో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. అంతేకాకుండా రెండు పంచాయతీలు బాధ్యత తీసుకోవడం వలన కుల గణన , ఇందిరమ్మ ఇండ్ల సర్వే సరిగ్గా నిర్వహించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే తాత్కాలిక కార్యదర్శుల స్థానంలో రెగ్యులర్ కార్యదర్శులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంథని మున్సిపల్ భవన నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి:



మంథని మున్సిపల్ భవన నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మందని పట్టణంలో పర్యటించి పురపాలక కార్యాలయానికి స్థలాలను పరిశీలించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి ట్రెంచ్ కటింగ్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో ఓల్డ్ ఎస్సీ హాస్టల్ ను , పట్టణంలోని అందుబాటులో ఉన్న 26 గుంటల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పురపాలక భవన నిర్మాణానికి అనువైన చోటు ఎంపిక చేయాలని, త్వరలోనే ఐటి పరిశ్రమల శాఖ మంత్రి చే పురపాలక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణం పనులపై కలెక్టర్ సమీక్షిస్తూ సంక్రాంతి లోపు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేయాలని, ట్రెంచ్ కటింగ్ లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని, సంక్రాంతి లోపు సంబంధిత భూములను నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్, ఏ.డి.సర్వే ల్యాండ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి





ప్రతి నూతన సంవత్సరం కొత్త ఆశలు, ఆశయాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల తరఫున మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత గారులను కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా:నాగర్ కుంట నవీన్ రెడ్డి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపగా, హరీష్ రావు మరియు కవితలు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.హరీష్ రావు, కవితలు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, శ్రేయస్సుతో జీవించాలని కోరుకుంటూ, ఈ సంవత్సరం మరింత అభివృద్ధి, శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత...

## జిల్లా రవాణా అధికారి పి.రంగారావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు అన్నారు.జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ ఎంవిఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు అన్నారు.ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.జిల్లా రవాణా శాఖ ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.జనవరి ఒకటి నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు.నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.జాతీయ రహదారి పై పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆయన డ్రైవర్లకు వివరించారు.రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఆనందంగా జీవించాలని సూచించారు.వాహనదారులకు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు.భద్రత మహోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు.పెద్దపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మసూద్అలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి అరుణ సీనియర్ అసిస్టెంట్.రజిత,జూనియర్ అసిస్టెంట్ సతీష్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు కానిస్టేబుల్ సతీష్,సుద్దాల రమేష్ గౌడ్,మోటార్ వెహికల్ ఏజేంట్లు,డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా ప్రజానేత కొమ్మూరి జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానుల మధ్యన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జనగామ జిల్లాలో ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం పర్యవేక్షిస్తూ, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న,అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్,మాసాపేట రవీందర్ రెడ్డి,జిల్లా సందీప్, నిడిగొండ శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు ఆమ్ రాజ్ భాగ్యలక్ష్మి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, కోడూరి మహాత్మ చారి, ఇజ్జగిరి రాములు,ఆముదాల మల్లారెడ్డి, జిల్లా రాజేశ్వర్, దాచేపల్లి నర్సింగరావు, బాలకిషన్,ఎండి మసూద్, చెరుకూరి శ్రీనివాస్,జ్యోతి భాస్కర్, మట్టి బాలరాజ్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, దాచేపల్లి రాజయ్య,గణపురం నాగేష్,గుర్రపు బాలరాజు, వేముల వెంకటేష్ గౌడ్,గిద్దల రమేష్, అంబాల ఆగయ్య, నర్మెట్ట ఆంజనేయులు, బోయిని కొండస్వామి, దిడ్డిగా రమేష్, మల్యాల అఖిల్ మాల, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా

# బెజవాడ కనకదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొట్టు గణపతి విజయవాడ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు బొట్టు గణపతి విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని కొమ్మూరి ప్రతాపరెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గమ్మ ఆశీస్సులు ప్రతాపరెడ్డికి ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమ్మురి ప్రతాప్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, వారి నాయకత్వంలో జనగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, విజయవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఉండాలనీ మొక్కులు చెల్లించాలని తెలియజేశారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి



భువనగిరి జనవరి 2 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఆయన గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలవారి పెన్షన్ ఇస్తూ ఇండ్లు బస్సు పాసు హెల్త్ కార్డులు మిగతా రాయితీలు కల్పించి గౌరవిస్తుందన్నారు మన రాష్ట్రంలో కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి రేవంత్ రెడ్డి సర్కార్ మరో చరిత్ర తిరగరాయాలన్నారు

## ప్రజా గొంతుక క్యాలెండర్ ఆవిష్కరించిన నాయకులు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు,బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండిపిరోజ్, తమ్మడపల్లి మాజీ ఉప సర్పంచ్ మట్టి బాలరాజ్ లు ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ యొక్క క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ యొక్క సేవలు మరువలేనివి అని అన్నారు. బచ్చన్నపేట మండలంలో ఎక్కడ ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే గంటలోపే ప్రజలకు తెలిసే విధంగా సమాచారాన్ని అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉండే మీడియా రంగంలో ఇప్పుడు డిజిటల్ మీడియా ప్రముఖమైనదని, డిజిటల్ మీడియా ద్వారా వెబ్ న్యూస్, యూట్యూబ్ ,ఆన్లైన్ పేపర్ ద్వారా ప్రతి వార్తను సేకరిస్తూ తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ సందర్భంగా ఇప్ప శ్రీధర్ ,మేకల రమేష్ ,రాజిరెడ్డి, అశోక్ తదితరుల పాల్గొన్నారు.



# ఏకలవ్య కార్పొరేషన్ చైర్మన్ ఎరుకలతెగ కు కేటాయించాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆదివాసి ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రకటించిన ఏక లవ్య కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్న దేవరాయసాయిలు ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి బచ్చన్నపేట మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన జనాభా దామాషా ప్రకారం ఆరు శాతం నుండి10% రిజర్వేషన్ సాధించాము నేటి కాలంలో ఎరుకల హక్కుల పోరాట సమితి నిజాయితీగా నిస్వార్థంగా ఎరుకల ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం విహెచ్పిఎస్ గత 27 సంవత్సరాలుగా సామాజిక న్యాయం సామాజిక గౌరవం కుల నిర్మూలన, రాజ్యాధికార లక్ష్యంగానే ఉద్యమాలను నిర్వహిస్తున్నాము .కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ పార్టీల నేతలకు విన్నవించుకునేది ఏమిటంటే ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను ఎరుకల హక్కుల పోరాట సమితి కే ఇవ్వడం వలన అటు ప్రభుత్వ లక్ష్యం ఇటు ఎరుకల ప్రజల అభివృద్ధి ఏకకాలంలో జరుగుతుందని పత్రిక ముఖ్యంగా తెలియజేస్తున్నాం.ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ వెంటనే పాలక మండలి ఏర్పాటు చేసి 500. కోట్ల బడ్జెట్ కేటాయించి వై హెచ్ పి ఎస్ సభ్యులకే పాలకమండలిలో అవకాశం కల్పించాలి.అదేవిధంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధి కోసం పాలక మండలితో పాటు 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఆదివాసి ఎరుకల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి . ల్యాండ్ పర్చేస్ కింద భూమిలోని నిరుపేద ఎరుకల కుటుంబాలకు మూడెకరాల సాగు భూమి ఇవ్వాలి . పందుల పెంపకానికి ప్రతి కుటుంబానికి 20 గ%శీ%టల ప్రభుత్వ భూమిని కేటాయించి షెడ్డు నిర్మించాలి . కులవృత్తి కోల్పోయిన ప్రతి ఆదివాసిఎరుకల కుటుంబానికి వలస పోకుండా బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా 10 లక్షల రూపాయలు రుణం ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూరాకుల రవి,మానుపాటి నరసింహులు (యాదగిరి),కూరాకుల సుభాష్,బొలుగుల యాదగిరి, కూరాకుల ప్రభాకర్ ,కూరాకుల మంగయ్య ,కూరాకుల చంద్రయ్య, కూరాకుల తమ్మయ్య , కూరాకుల ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు